
ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 29 | మే | 2024 | పేజీలు : 6

## సరిహద్దు చెక్‌పోస్టులో ఏసీబీ అధికారుల తనిఖీలు

లారీ డ్రైవర్లుగా అవతారం ఎత్తిన ఏసీబీ అధికారులు



2లో



# మా దందాను ఆపేదెవరు...

2లో

# అడ్డుకునేది ఎవరు..?

- విచ్చలవిడిగా ఇసుకతోలకాలు..
- పట్టించుకోని సంబంధిత అధికారులు.....
- అధికారులు దృష్టి సారించాలి..



సహజ వనరులను దోచేస్తున్నారు గోదారమ్మ కిన్నెరసాని గుండెల్లో గుణపాలు దించేస్తున్నారు. ప్రకృతి వాతావరణాన్ని కాలుష్యం చేసేలా గోదావరి నది కిన్నెరసాని తీర ప్రాంతాలలో పలు పాయింట్లు వద్ద వాహన రాకపోకలు మట్టి రోడ్లు వేశారు. బూర్గంపాడు మండలంలోని అక్రమ ఇసుక రవాణా దందాకు సంబంధించిన మా దందాను ఆపేదెవరు? అడ్డుకునేది ఎవరు అనే వైనంపై ప్రజాజ్యోతి దినపత్రిక ప్రత్యేక కథనం..

■ బూర్గంపాడు, ప్రజాజ్యోతి



## బీఆర్ఎస్‌లో రంగరించుకున్న...

# రచ్చ...!

- ఓ నేతపై క్యాడర్ గుస్సా...?
- పార్టీని భ్రష్టు పట్టిస్తున్నావని ఆక్రోశం..?
- క్యాడర్ కు గౌరవం లేకుండా చేస్తున్నావని ఆగ్రహం..
- గత పార్టీల మాదిరిగానే చేస్తున్నావని ఆరోపణలు..?
- అసలు ఘర్షణకు గల కారణాలు ఎన్నో...!
- పద్ధతి మార్చుకోవాలని సూచన
- ఇలానే చేస్తే పార్టీ మనుగడ ప్రశ్నార్థకమేనా...?
- పార్టీ బాధ్యులు స్పందించాలని వినతులు..!

**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:**

అదొక ఉద్యమ పార్టీ... గత రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ. గత సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయి ప్రతిపక్షానికి పరిమితమైంది. ఈ నేపథ్యంలో ఆ పార్టీలో నేతల మధ్య వైర్యం పెరిగి బహిరంగంగా రోడ్లపై దుర్భషలకు దారితీసింది. నువ్వెంత... నువ్వు చేయబట్టే ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్న పార్టీ భ్రష్టు పట్టిస్తున్నావని మాటల యుద్ధానికి దిగారు కొంతమంది క్యాడర్. గతంలో నువ్వు పని చేసిన పార్టీని కూడా నీ వ్యవహార శైలి

2లో ▶

## నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే సహించేది లేదు

**రైతులు వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలనే కొనుగోలు చేయాలి**

**జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్ల సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 27, ప్రజాజ్యోతి**

నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే సహించేది లేదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. మంగళవారం ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా వ్యవసాయాధికారులు, విత్తన డీలర్లతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. జిల్లాలో ప్రస్తుతం నకిలీ విత్తనాల ప్రాబల్యం గురించి వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ప్రభుత్వంచే గుర్తించబడిన విత్తనాలను మాత్రమే విక్రయించాలని విత్తన డీలర్లకు సూచించారు. జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలను, నాసిరకం పురుగుల మందులను అమ్ముతూ రైతులను మోసం చేసే వారిపై పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. కష్టపడి కడుపు నింపే రైతులను మోసం చేస్తూ దళారులు కొంతమంది నకిలీ విత్తనాలు సరఫరా చేసి రైతులకు నష్టం వాటిల్లేలా చేస్తున్నారని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, నాసిరకం ఎరువుల

మిగతా 2లో.. ▶



## జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలి
- ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రారంభం
- ప్రతి రౌండ్ కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 28, ప్రజాజ్యోతి**



జూన్ 4న పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఐ డి ఓ సి సమావేశ మందిరం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ జూన్ 4న నిర్వహించు పార్లమెంటు ఎన్నికల

మిగతా 2లో.. ▶

# బీఆర్ఎస్‌లో రంగరించుకున్న రచ్చ..!

(మొదటి పేజీ తరువాయి)

వల్ల నాశనం చేశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ రోజున బట్టబయలైంది. ఇతర పార్టీల నేతలు ముక్కున వేలేసుకుంటు న్నారు. దింతో బిఆర్ఎస్ పార్టీలో గత కొన్ని రోజులుగా రగులుతున్న రచ్చ రంగరించి రోడ్లపై దుషణలకు దారి తీసిందనే చెప్పొచ్చు. ఓ నేతకు పార్టీ క్యాడర్ ను కూలి వాళ్ళలా చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ మనుగడ లేకుండా చేస్తున్నావని కన్నెర్ర చేశారు. తాము ఉద్యమ పార్టీలో ఫుల్ టైమ్ కష్టపడుతున్నామని, తమ పట్ల వివక్షత ఎందుకు చూపుతున్నావని, తమపై నీ అజామాయిషీ ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి వారి వల్లనే పార్టీ భ్రష్టుపడు తుందని ఆక్రోషం వెళ్ళబుచ్చారు. పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికీ కనీసం గౌరవం లేకుండా చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆ నేత వైఖరి వల్ల పార్టీ కనుమరుగు అవ్వడం ఖాయమని ఈ విషయాన్ని పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లామని తేల్చి చెప్పడం గమనార్హం. అసలు ఆ నేతపై పార్టీ క్యాడర్ లో కొందరు ఎందుకు ఆగ్రహం చేసినట్లో తెలియని పరిస్థితి. ఎమ్మెల్సీ ఓట్ల నేపథ్యంలో డబ్బుల పంపకాలలో వారి వారి వార్డు పరిధిలో సరైన గౌరవం ఇవ్వకపోవడానికి ఆ నేతనే కారణమని తెలిసి సూటిగా ప్రశ్నించినట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని, క్యాడర్ పట్ల వివక్షత విడాలని, పార్టీ పూర్వ వైభవం కోసం కృషి చేయాలని, లేని యెడల ఊరుకునేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. మరి ముఖ్యంగా ఇలాంటి నేతల పట్ల పార్టీ అధిష్ఠానం అలోచించి మరల ఇలా జరుగకుండా సరి చేయాలని పార్టీ క్యాడర్ కోరుకుంటున్నారు. పార్టీ బాధ్యులు క్యాడర్ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటుందా లేదా పార్టీ నేతను సరి చేస్తుందా అనేది తెలియాలంటే వేచి ఉండాల్సిందే.

## నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

కొనుగోలు విక్రయాలపై ఇకపై మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తూ పక్కా సమాచారంతో ఎవరైనా నకిలీ విత్తనాల సరఫరా, విక్రయాలు జరిపితే వారిపై దాడులు నిర్వహిస్తామని ఈ సంధర్భంగా హెచ్చరించారు. జిల్లాలో రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేసినా, విక్రయించినా సహించేది లేదని, అట్టి వారిపై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు.అలాగే రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు ధ్రువీకరించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, వ్యాపారస్తుల నుంచి తీసుకున్న బిల్లులు కూడా జాగ్రత్తగా ఉంచుకోవాలని రైతులకు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను నియమించామని వారి ద్వారా మండలాల వారీగా వ్యవసాయ అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహిస్తా మని తెలిపారు.నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నిర్మూలించడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని తెలిపారు.నకిలీ విత్తనాలను, ఎరువులు, నాసిరకం పురుగుల మందులను ముందుగా గుర్తించి, అడ్డుకోవడం, కట్టడి చేయడం, వారు ఎక్కడి నుండి సరఫరా చేస్తున్నారనే సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ప్రతి గ్రామంలో పోలీసు అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా తక్కువ ధరకు పత్తి విత్తనాలు కానీ ఇంకా ఏమైనా విత్తనాలు కానీ ఇస్తామని మాయమాటలు చెప్పి విక్రయించడానికి వచ్చిన వారి వివరాలను వెంటనే పోలీసువారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. నకిలీ విత్తనాల పట్ల ప్రతి ఒక్క రైతు అప్రమత్తంగా ఉండాలని జిల్లాలో నకిలీ విత్తనాల గురించి ఎటువంటి ముందస్తు సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.కాబట్టి విత్తన మరియు ఫర్టిలైజర్ షాప్ ల యజమానులు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను మాత్రమే విక్రయించాలని తెలిపినారు.

## సరిహద్దు చెక్‌పోస్టులో ఏసీబీ అధికారుల తనిఖీలు

అశ్వారావుపేట, మే 28, ప్రజాజ్యోతి:

అశ్వారావుపేటలోని తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్పోస్ట్ లో మంగళవారం ఏసీబీ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. లారీ డ్రైవర్ల నుంచి అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారు అన్న ఫిర్యాదుల మేరకు ఏసీబీ అధికారులు లారీ డ్రైవర్ గా మారివేషాలు ధరించి ఆర్టిఏ కార్యాలయంలో నగదు తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పి వై రమేష్ మాట్లాడుతూ లారీ డ్రైవర్ల నుండి ఆర్టిఏ అధికారులు అక్రమ వసూలుకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టేమన్నారు. ఈ తనిఖీలలో లెక్కలు చూపించని సుమారు రూ. 35 వేలు గుర్తించా మన్నారు. చెక్పోస్టో ప్రైవేటు వ్యక్తులను కూడా గుర్తించమని, ఆర్టిఏ అధికారులతో పాటు వారిని విచారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

# మా దందాను ఆపేదెవరు.. అడ్డుకునేది ఎవరు..?

బూర్గంపాడు మే 28 ప్రజాజ్యోతి

మండలంలోని గోదావరి, కిన్నెరసాని నది తీర ప్రాంతాల నుండి ప్రతిరోజు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల ద్వారా విచ్చలవిడిగా సాగుతున్న తంతానే చెప్పాలి పకృతి సంపదను అక్రమంగా దోచేస్తు నా కూడా పట్టించుకునే వారి కరువయ్యారని చెప్పవచ్చు పర్యవేక్షిం చవలసిన వారే పట్టించుకోకపోవడం వలన అక్రమ ఇసుక దందా సాగించే వారికి కాసుల వర్షం కురిపిస్తుందని చెప్పాలి. మండలంలో గోదావరి నది తీర ప్రాంతం అంతా రాత్రులు ట్రాక్టర్ల మోతలతో రణగోల శబ్దాలకు కొదవ ఉండదని చెప్పాలి ఇప్పటికైనా సంబం ధిత శాఖ అధికారులు స్పందించి మండలంలో అక్రమ ఇసుక రవాణా దందాపై ప్రత్యేక దృష్టి సారించాలని తగు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనే చెప్పాలి..

**ఇసుక దందాకు ఈ ప్రాంతాలే....**

మండలంలోని సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపాడు, బుడ్డగూడెం ఉప్పుసాక, తాళ్ల గొమ్మూరు గ్రామాలలో గల గోదావరి నది తీర ప్రాంతాల నుండి కిన్నెరసాని వాగు నుండి మరియు తీర ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా దందా విచ్చలవిడిగా కొనసాగుతుందని అలాగే ట్రాక్టర్ ద్వారా ఇసుక స్టాక్ పెట్టి లారీల ద్వారా పాల్వంచ కొత్తగూడెం ఖమ్మం మరియు ఇతర ప్రాంతాలకు చేరవేస్తున్నారు అయితే అక్రమ ఇసుక రవాణా దర్జా గానే సాగుతుందని చెప్పవచ్చు

**కొరవడిన శాఖల సమన్వయం...**

అక్రమ ఇసుక రవాణా దందాకు చెక్ పెట్టేలా తాసిల్దార్ పోలీస్ మైనింగ్ ఇరిగేషన్ భూగర్భ పంచాయతీ శాఖల నడుమ ఓ కమిటీ వేసి పర్యవేక్షించాల్సిన అవసరం ఉందనే చెప్పాలి ఈ దిశగా మండలంలో ఈ దిశగా మండలంలో అడుగులు పడితే ఇసుక దందాను అరికట్టవచ్చని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు...

**అధికారులు స్పందించాలి...**

మండలంలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా దందాపై అధికారులు స్పందించాలని ఆవశ్యకత ఉందని చెప్పాలి ఇష్టం ను సారంగా విచ్చలవిడిగా ఇసుక తోలడం వలన నది మరియు వాగు సంరక్షణ చర్యలతో పాటు భూగర్భ జలాల పెంపుదలకు అవరోధంగా మారుతుందని చెప్పాలి.

# జూన్ 4న కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కౌంటింగ్ కు సకల ఏర్పాట్లు పూర్తిచేయాలని, కౌంటింగ్ సజావుగా నిర్వహించేందుకు కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఉండేలా చూసుకోవాలని, గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రాలకు అనుమతించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా కౌంటింగ్ హాల్ లో నిర్దేశిత రౌండ్ల వారీగా కౌంటింగ్ కట్టు దిట్టంగా పూర్తి చేయాలని, ప్రతి రౌండ్ ముగిసిన తర్వాత సంబంధిత టేబుల్ ల కౌంటింగ్ వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు కౌంటింగ్ ప్రారంభమవుతుందని, అనంతరం ఈవీఎం యంత్రాల ఓటింగ్ లెక్కింపు ప్రారంభించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ సకాలంలో కౌంటింగ్ ప్రక్రియ ముగిసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా కౌంటింగ్ నిర్వహించే విధంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లకు సరిపడ త్రాగునీరు, భోజనం వసతి కల్పించాలని అన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అదేవిధంగా కౌంటింగ్ కేంద్రం వద్ద స్పీడ్ తో కూడిన ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. కౌంటింగ్ సిబ్బంది, కౌంటింగ్ ఏజెంట్లు కౌంటింగ్ హాల్లోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్ తీసుకొని వెళ్లడానికి వీలులేదని అన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఫలితాలు ప్రకటించేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రౌండ్ ఫలితాలను ప్రకటించేందుకు ఒక జిల్లా సీనియర్ అధికారిని మీడియా సెంటర్ లో ఇంచార్జి గా నియమించాలని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో సదుపాయాలను పరిశీలించి కౌంటింగ్ నిర్వహణకు సన్నద్ధంగా ఉన్నట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి జిల్లా ఎన్నికల అధికారులకు, రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ఫలితాల ప్రకటన అనంతరం ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు తరలించేందుకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేసుకోవాలని అన్నారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల సంబంధిత అధికారులతో మాట్లాడుతూ కౌంటింగ్ సక్రమంగా నిర్వహించేందుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన పోలైన ఈవీఎం యంత్రాలను గోడౌన్ కు పటిష్ట భద్రత మధ్య తరలించాలని అన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ రంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 15 మంది నక్సలైట్లు అరెస్ట్



దంతేవాడ, మే 28, ప్రజా జ్యోతి

ఛత్తీస్‌గఢ్,దంతేవాడ జిల్లా,గుమల్నార్ పోలీసు స్టేషన్ పరిధిలోని గిర్సాపరా కొండలపై గస్తీ నిర్వహిస్తున్న సైనికులు 15 మంది నక్సలైట్లను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన నక్సలైట్ల నుంచి ఐఈడీ బాంబులు, పిట్టూ బ్యాగులు, నక్సలైట్ల యూనిఫారాలు, కాకులు, రోజువారీ ఉపయోగించే గడ్డపారలు స్వాధీనం చేసుకున్నారు. గస్తీ నిర్వహిస్తున్న భద్రత బలగాలపై మావోయిస్టులు బాంబులు పేల్చి తప్పించుకోవాలని ప్రయత్నం చేసినట్లు తెలిపిన పోలీసులు.

## తోటకూరి అనంతమ్మ మృతికి ఎమ్మెల్యే నివాళి



టేకులపల్లి, మే 28, ప్రజాజ్యోతి:

మండలంలోని ప్రముఖ జర్నలిస్ట్ ఈనాడు తోటకూరి శ్రావణ్, ప్రజాజ్యోతి జర్నలిస్ట్ తోటకూరి జయంత్ ల నాయనమ్మ తోటకూరి అనంతమ్మ మంగళవారం మృతి చెందడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, నాయకులు సర్దార్, ఇది గణేష్, రేఖ శివాజీ, గుడిపూడి సత్యనారాయణ, మూడు సంజయ్, ఇస్లావత్ రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:



రాజ్యాంగంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పిఏ ప్రసాద్, కె. సమ్మయ్య, ఇల్లందు పట్టణ, ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు గోచికొండ సత్యనారాయణలు కోరారు. మంగళవారం స్థానిక పెన్షనర్స్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల కుల గాలన చేపించి, బీసీలకు రిజర్వేషన్ లను పెంచి ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పినారన్నారు. మనం రాజకీయ పరంగా ఎదగాలని, రాజ్యాధికారం కోసం మనమందరం కలసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న లోకల్ బాడీ, యంపిటిసి, జడ్పీటిసి, సర్పంచ్, సొసైటీ ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని కోరారు. అనంతరం రాజేందర్, గందె సదానందం, కుంటు ఐలయ్య, కందకట్ల భిక్షపతి, సింగు నాగేశ్వర రావు, భాస్కర్, గద్దం రంజిత్, పోలు జయంత్, డా. సత్యనారాయణ, వేలు రంజిత్ కుమార్, కొండూరి సత్యనారాయణ, ప్రతాప్ కుమార్ గౌడ్ లు బీసీ సంక్షేమ సంఘంలో చేరారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**పనులపై అసంతృప్తి...**
**పలువురికి సోకజ్ నోటీసులు...**

**బూర్గంపాడు, మే 28, ప్రజాజ్యోతి**



బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజరు గ్రామం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం ఆకస్మిక తనఖీ నిర్వహించారు. పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి తరగతులల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల తిరిగి 15 రోజులలో ప్రారంభ నేపథ్యంలో సంబంధిత పనులపై సంబంధిత శాఖ అధికారులు అలసత్వం వహించటం పై మండిపడ్డారు. సంబంధిత శాఖ అధికారులకు సోకస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఇచ్చే ఏక రూప దుస్తుల టిచ్చింగ్ సెంటర్ ను స్వయంగా పరిశీలించి పలు చూసిందిచ్చారు, ఒక గ్రూప్ తయారుచేసి ఎప్పటికప్పుడు పనితీరుపై గ్రూపు దుస్తులు టిచ్చింగ్ విధానాన్ని పోస్ట్ చేసి అధికారులు పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలన్నారు. జూన్ 7 నుండి 10 లోపు అందుబాటులోకి వచ్చే విధంగా ఏక రూపు దుస్తులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములా రెడ్డి, ఎంఆర్ఓ ముజాహిద్, ఏపీఎం నాగార్జున్, ఎంఎన్ఓ ఎదు నరసింహరాజు, ఎంపిఓ సునీల్ కుమార్, ఏఈ శ్రీనివాసరావు, పిఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, సెక్రటరీ భవాని తదితరులు ఉన్నారు.

## పంజాబ్ ప్రచారంలో ఖాజా గౌస్



**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:**

పంజాబ్ రాష్ట్రంలోని లుధియానా పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అమరేందర్ సింగ్ రాజా గెలుపు కోసం మంగళవారం కో – అబ్జర్వర్ గా ఖాజా గౌస్ మోహినుద్దీన్ ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎన్నికల వాల్ పోస్టర్ ను అక్కడి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. పంజాబ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్క ఓటరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంది అధికారంలోకి వచ్చేందుకు సహకరించాలని కోరారు.

## పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి అత్యుత్తమ ప్రతిభ



**భద్రాచలం, 28 మే, ప్రజాజ్యోతి**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదివి పదవ తరగతి ఫలితాలలో కోవాసి జ్యోతి చందు అత్యుత్తమ 10 జిపిఏ సాధించి తోటి విద్యార్థినిలకు విద్య పట్ల మక్కువ కలిగించి వారిలో స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకు రాలిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జెన్ అన్నారు. మంగళవారం తన చాంబర్లో అశ్వరావుపేట మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన కోవాసి జ్యోతి చందు భీముని గూడెం ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి 10 జీపీఏ అత్యుత్తమ ర్యాంకు సాధించి పాఠశాలకు మరియు వారి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావడం చాలా సంతోషమని ఈ విద్యార్థినిని ఆదర్శంగా తీసుకొని తోటి విద్యార్థినిలు కూడా అత్యుత్తమ మార్కులతో పాసై మంచి పేరు తేవాలని కోరుతూ 10 జీపీఏ సాధించిన కోవాసి జ్యోతి చందు కు ప్రోత్సాహక బహుమతి అందించి పాఠశాల హెచ్ఎం కు మరియు విద్యార్థినికి అభినందిస్తూ పదవ తరగతి పూర్తికాగానే చదువు మాని వేయ వద్దని పై చదువులు చదివి అత్యుత్తమ ర్యాంకులు సాధించి మంచి ఉద్యోగం లో స్థిరపడాలని ఆయన ఆశీం–ర్వదించారు. ఈ కార్యక్రమంలో భీముని గూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలపై లాఠీచార్జి హేయమైన చర్య

**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:**



అదిలాబాద్‌లో రైతన్నలపై లాఠీచార్జి చేయడం హేయమైన చర్య అని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర బావు సింగ్ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతన్నలపై దాడి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతన్నలపై దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ప్రభుత్వానికి, మంత్రులను కోరారు. 5 నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం, ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమేనని ఆరోపించారు. రాష్ట్రంలో రైతన్నల సమస్యలపై ముఖ్యమంత్రి వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్షసమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. రైతన్నలపై లాఠీచార్జ్ చేసిన అధికారులపై కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలన్నారు. రైతన్నలపై ప్రభుత్వ దాడులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణమని, ఇది రైతన్నలపై ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 5 నెలల్లో రాష్ట్ర వ్యవసాయాన్ని, ముఖ్యంగా రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం, కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని విమర్శించారు. మార్పు తెస్తాం, ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపై లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే కాంగ్రెస్ పార్టీ తీసుకువస్తామన్న మార్పా అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని, కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారైందని పేర్కొన్నారు.

## కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకి ధన్యవాదాలు : వీరమాచినేని



**దుమ్ముగూడెం, మే 28, ప్రజా జ్యోతి**

మండలం లో జరిగిన కాంగ్రెస్ ముఖ్యకర్తలా సమావేశం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వినీల్ మట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులందరికి ధన్యవాదములు. అదేవిధంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన తీన్మార్ మల్లన్నకి మండలం లోఉన్న 229 బూత్ నందు ఏజెంట్ గా ఉన్న ఏఐసీసీ మెంబెర్, పీసీసీ ఉపాధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదేం వీరయ్య కి మండల కమిటీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపింది. మండల కాంగ్రెస్ క్యాడర్ కి వీరయ్య ఇచ్చే భరోసా,ధైర్యం అమోగమని వారికి పార్టీ పై ఉన్న అభిమానం అనంతం అని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ దుమ్ముగూడెం మండలంలో అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, ఇంచార్జ్‌లకు, మండల నాయకులకు, కార్యకర్తలకు, బూత్ కమిటీ సభ్యులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, సీనియర్ నాయకులు సిరప్ అప్పల్ రెడ్డి, నటరాజస్వామి, గడ్డం బాలాజీ, సందీప్ రెడ్డి, తీన్మార్ మల్లన్న టీం సభ్యులు సిద్ది ప్రవీణ్ పాల్గొన్నారు.


## ఉద్యమాలతోనే ఉపాధి హామీని కాపాడుకుందాం..


**- ప్రతికూలికి కొలతలకు సంబంధం లేకుండా రోజుకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలి.**

**- ప్రతిఒక కూలికి 250 రోజుల పనికల్పించాలి, కుటుంబంలోని అందరికి పనికల్పించాలి.**

**- అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న**

**దుమ్ముగూడెం, మే 28, ప్రజా జ్యోతి**





ఉద్యమాలతోనే ఉపాధి హామీని కాపాడుకుందాంఅని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. రామకృష్ణ పిలుపును ఇచ్చారు. సోమ వారము దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాల లోని ఉపాధి హామీ పని ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా తూర్పాక గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల పనులను పరిశీలించి, కూలీల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: కేంద్రప్రభుత్వం కూలీల పట్ల, శ్రమజీవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద బిజెపి కేంద్రంలో 2014లో అధికారంలోకి వచ్చినప్పటినుండి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్)కు ప్రభుత్వం సరిపడా నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసేందుకు కుట్రలకు పాల్పడుతుందని, నిధులను తగ్గించడానికి అనేక సమస్యలు సృష్టించి పథకాన్ని పాతర పెట్టే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఉపాధి కూలీల పట్ల సవతి తల్లి ప్రేమను చూపుతుంది అని ఆయన విమర్శించారు. ఇచ్చేది తక్కువ వేతనాలే అయినప్పటికీ వేసవి కాలంలో ఎలాంటి ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఉపాధి పనికి వెళుతున్నారని అన్నారు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సర్వీస్ (ఎన్ ఎం ఎం ఎస్) పేరుతో మొబైల్ యాప్ ని ప్రవేశపెట్టడంతో కార్మికులకు సమస్యలు మొదలైనవని ఆయన అన్నారు ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు 700 రూపాయలు ఇవ్వాలని, వారానికి ఒకసారి మాస్టర్ ప్లే సిప్పులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు వేతనాలను సకాలంలో చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారు అన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారానికి ఒకసారి వేతనాలు చెల్లించి,రద్దు చేసిన ఆల్వేస్ లోను వెంటనే చరల్లించేలా చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం ప్రమాద భీమా 10 లక్షలు అవకాశం కల్పించాలని, ప్రమాద సేవా తో చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించాలని, రోజుకు 700 రూపాయలు వేతనం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పని ప్రదేశంలో ఓఆర్ఎస్ మెడికల్ కిట్లు మజ్జిగ పాకెట్లు. మంచినీళ్లు. టెంటు సౌకర్యం. వైద్య సౌకర్యం సదుపాయాలు కల్పించాలి. గడ్డ పలుగులు. పారలు. బొచ్చెలు (తట్టలు) ప్రభుత్వమే అందరికీ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఎన్ఎంఎంఎస్ లను నుండి ఏపీ వాళ్ళ అందరిని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలి. ఈఎస్ఐ. పిఆర్సి ని అమలు చేయాలి అని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రచలం డివిజన్ ఏరియా కార్యదర్శి కొండా చరణ్ ఉపాధి కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు






**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:**

ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను మంగళవారం ఇల్లందు టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ వంశీ, ఇతర నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1923 మే 28న కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో ఎన్టీఆర్ జన్మించా రన్నారు. సినీ రంగంలో తిరుగులేని శక్తిగా తెలుగు ప్రజల ఆధార అభిమానులు అందుకొని నటసార్వ భౌమ గుర్తింపు పొందాలని పేర్కొ న్నారు. 59 సంవత్సరాల వయసులో





తెలుగు ప్రజల కష్టాలను చూసి సినీ రంగం నుండి వచ్చి ఎంతో తప్పించి పోయి 29 మార్చి 1982లో తెలుగు దేశం పార్టీ స్థాపించి తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకు వచ్చిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఉపయోగకరమైన పాలన అందించే బడుగులకు రాజ్యాధికారం అందించిన నేతగా గుర్తింపు పొందారన్నారు. తెలుగోడు అంటే దేశంలోనే గుర్తింపు పొంది పాలన అందించిన మహనీయుడు అని, ఇలాంటి చరిత్ర కలిగిన నాయకుని భారతరత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. పేదోడికి పట్టెడు అన్నం పెట్టిన చరిత్ర ఎన్టీఆర్ దేనని, ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాలలో మెజారిటీ నాయకత్వం ఎన్టీఆర్, తెలుగుదేశం పార్టీ అందించిందని గుర్తు చేశారు. జూన్ 4న వెలబడుతున్న ఆంధ్రప్రదేశ్ ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకొని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందవత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు దాసరి గోపాలకృష్ణ, సీనియర్ నాయకులు కారు నర్సన్న, శ్యామ్ తివారీ, బాబు, కొబ్బరి శివ మాటేలా రత్నాకర్, వాసం వినీత్, శ్రీవెద్, కామ ప్రణయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ ప్రియాంక అల



**బూర్గంపాడు, మే 28, ప్రజాజ్యోతి**

ఆదివారం పినపాక పట్టి నగర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన హర్షవర్ధన్ (14)కు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందించిన వైద్యం గురించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిహెచ్ఎసి సూపరెంట్ రాధా మోహన్ ను మంగళవారం వివరణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో గురి అయిన క్షతగాత్రులకు తక్షణ, మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలకు గురి అయినప్పుడు క్షతగాత్రులకు సరైన సమయంలో సరైన వైద్యం అందించడం ద్వారానే ప్రాణ నష్టం జరగకుండా చూడగలమని ఆమె తెలిపారు. క్షతగాత్రులకు అందించే వైద్యంలో సిబ్బంది మరియు వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవనిజిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా ప్రధాన ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీని మెరుగైన వైద్యం కోసం అని క్షతగాత్రులను వేరొక చోటకు పంపించడం తమ దృష్టికి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆర్ ఎం ఓ పుష్పలత, డ్యూటీ డాక్టర్లు పాల్గొన్నారు.

## ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం: ఐటీడీఏ పీవో



**భద్రాచలం, మే 28, ప్రజా జ్యోతి**

సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ పరిధిలోగల పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ శిబిరం ద్వారా ఇచ్చే శిక్షణలో ప్రతి విద్యార్థి పాల్గొనేలా చేసి, ప్రతి యొక్క విద్యార్థుల పైన ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి ఒక్కరు పాస్ అయ్యే విధంగా కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా పదో తరగతి లేదా ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు ఐటిడిఏ ద్వారా కంప్యూటర్, సెల్ఫోన్ రిపేరింగ్, ఎలక్ట్రీషియన్, ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, బ్యూటీషియన్, హోటల్ మేనేజ్మెంట్ మరియు ఇతర నైపుణ్య శిక్షణలో ఐటిడిఏ పరిధిలో గల యువ శిక్షణ కేంద్రాలలో కల్పించడం జరుగుతుందని, అందుకు ఆసక్తి గల గిరిజన విద్యార్థులు భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో గల సెల్ నందు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరుతూ, ఇతర వివరాల కొరకు 8143840 906, 6302608905 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫుట్ బోర్డు వ్యాపారులకు గొడుగులని అందజేసిన ఎమ్మెల్యే తెల్లం




**భద్రాచలం, మే 28, ప్రజా జ్యోతి**

భద్రాచలంలో శాసనసభ్యుల స్వగృహం నందు లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో గొడుగులను అందజేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు వెంకటరెడ్డి, ట్రెసరర్ భరత్ కుమార్, లైన్స్ క్లబ్ మెంబర్స్ తాళ్ళపల్లి రమేష్ గౌడ్, యకంటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీస్ యంత్రాంగానికి శిక్షణా తరగతులు

**క్రమశిక్షణతో శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి**

**కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు**

**ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**






**కొత్తగూడెం, మే 28, ప్రజాజ్యోతి**

దేశంలో నేర, న్యాయ వ్యవస్థల్లో పూర్తిగా మార్పులు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకోనున్న చర్యలలో భాగంగా కొత్తగా రూపొందించబడిన మూడు చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం – 2023. ఈ మూడు చట్టాలు రానున్న జూలై 1, 2024 నుండి అమలులోకి రానున్నాయి. అందువలన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు, సిబ్బంది కోసం కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం, ఈ మూడు చట్టాలు భారత శిక్షా స్మృతి (ఐపిసి)–1860బీ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సిఆర్పీసి)–1973బీ మరియు ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్–1872 లను రీప్లేస్ చేయనున్నాయని అన్నారు. ఈ మూడు కొత్త క్రిమినల్ చట్టాలలో సమకాలీన కాలం వాడుకలో ఉన్న సాంకేతికతలకు అనుగుణంగా అనేక కొత్త నిబంధనలు చేర్చడం జరిగిందని తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలు నేరస్థులకు శిక్ష పడేవిధంగా చేయడం, బాధితులకు న్యాయం అందించడం పైన ఎక్కువ దృష్టి సారిస్తాయని తెలిపారు. సత్వర న్యాయం అందించడం, న్యాయవ్యవస్థ, న్యాయస్థాన నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ద్వారా 'బాధితులకు న్యాయం అందించడం' పై కేంద్రీకృతం చేయబడ్డాయని తెలిపారు. ఈ మూడు కొత్త చట్టాలకు డిసెంబర్ 21,2023న పార్లమెంట్ ఆమోదం లభించిందని తెలియజేసారు. అలాగే గౌరవనీయులైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 25,2023న సమ్మతిని ఇవ్వడం జరిగిందన్నారు. బాధితుల హక్కులను పరిరక్షించడం,నేరాల విచారణ మరియు విచారణను సమర్థవంతంగా నిర్వహించడానికి అనుగుణంగా కొత్త క్రిమినల్ చట్టాలకు చాలా అవసరమైన మెరుగులు దిద్దడం జరిగిందని ఈ సందర్భంగా చెప్పారు. క్రిమినల్ చట్టాలు కాలానుగుణంగా నవీకరించబడ్డాయని అన్నారు. క్రిమినల్ చట్టాల సూక్ష్మ నైపుణ్యాలను మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సమాజానికి వాటి ఆచరణాత్మక ఉపయోగం మరియు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాల గురించి ఎస్పీ క్లుప్తంగా వివరించారు. తాజా మరియు సవరించిన చట్టాలను అమల్లోకి తీసుకురావడంలో పోలీస్ శాఖ పాత్ర చాలా కీలకమని అన్నారు. కొత్త చట్టాలలో పేర్కొన్న శిక్షలు, నిబంధనల పట్ల జిల్లా పోలీస్ శాఖలో పనిచేసిన అధికారులు, సిబ్బంది అందరికీ ఈ చట్టాల పట్ల శిక్షణ పొందిన అధికారులతో జిల్లా వ్యాప్తంగా దశల వారీగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. క్రమశిక్షణతో ఈ శిక్షణా తరగతులను పూర్తిచేసుకుని చట్టాల పైన పూర్తి అవగాహన కలిగియుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రైనీ ఏఎస్పీ విక్రాంత్ సింగ్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, 1టౌన్ సిఐ కరుణాకర్, 2టౌన్ సిఐ రమేష్, 3టౌన్ సిఐ శివ ప్రసాద్, ఎస్సైలు తరగతులకు హాజరైన ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 5 నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి : కలెక్టర్ ప్రియాంక అల





*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మే 28, ప్రజాజ్యోతి*

అమ్మ ఆదర్శ కమిటీ పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తనిఖీ చేశారు. పాల్వంచ మున్సిపాలిటీ నందు ఏకరూప దుస్తుల తయారీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి నిర్దేశించిన ఏకరూప దుస్తులు, ఇప్పటివరకు పూర్తి అయిన ఏకరూప దుస్తులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏకరూప దుస్తు ల తయారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. పాల్వంచ మండలం సీతారాంపురం ఆవాస కేంద్రం నందు ఏర్పాటుచేసి ఏకరూప దుస్తుల కేంద్రం ను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని ఏకరూప దుస్తులు ల పూర్తి అయినవి ఇంకా ఎన్ని కావలసి ఉన్నవి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జూన్ 5 నాటికి తయారీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. సీతా నగరం ప్రజలు తాగునీటి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వీడియో పాల్వంచ మరియు ఏఈ మిషన్ భగీరథ సమస్య గురించి అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. సమస్య పరిష్కారం అయ్యేవరకు గ్రామపంచాయతీ ట్యాంకర్ ద్వారా నీటి సదుపాయాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామపంచాయతీ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యుత్ తీకరణ పనులు ఎందుకు చేపట్టలేదని అధికారులను అడుగగా తమకు అందిన నివేదిక అందు విద్యుదీకరణ పనులు లేనందున చేపట్టలేదని అధికారులు తెలిపారు. అనేకమార్లు టెలికాన్ఫరెన్స్ లు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ విద్యుదీకరణ పనులు నివేదిక నందు చేర్చకపోవడం పట్ల ఎంపీడీవో, ఎంఈఓ మండల అసిస్టెంట్ ఇంజనీర్ దీనికి సంబంధించి వివరణ రెండు రోజుల్లో నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు కేంద్రం తనిఖీ చేశారు కేవలం 15 శాతం మాత్రమే కుట్టు పని పూర్తి అయిందని అసహనం వ్యక్తం చేశారు. దుస్తుల తయారీ వేగవంతం చేయాలని దానికి అనుగుణంగా టైలర్ లను పెంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ స్వామి, తాసిల్దారు వివేక్ మరియు ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయాలి

**- రుణాలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చెయ్యాలి**

*జూలూరుపాడు, మే 28, ప్రజాజ్యోతి:*



అఖిలభారత ప్రగతిశీల రైత్సంగం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జూలూరుపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి మెమొరాండం అందించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ బానోధర్మ మాట్లాడుతూ 2024 సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న కాలంలో వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు ఈ మండలంలో సాగులోకి వస్తున్న భూములలో ఏఏ రకాల విత్తనాలు వేస్తారనేది ఎన్ని ఎకరాలకు వేస్తారనే సమాచారం ఇప్పటి వరకు అధికారులు చూపెట్టలేదని వారు అన్నారు. ఈ మండల పరిధిలో రైతులకు కావాల్సిన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలు సరసమైన ధరకు లేదా సబ్సిడీకి విత్తనాలు, ఎరువులు రైతులకు సకాలంలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని వారు సూచన చేశారు. జూలూరుపాడు మండలంలో రైతులు ప్రైవేటు వ్యాపార వర్గాల నకిలీవిత్తనాలతో రైతులు మోసపోయి దిగుబడి రాక అప్పుల పాలయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో దళారులచే నకిలీ విత్తనాలు అమ్మకాలు ప్రతి సంవత్సరం ముమ్మరంగా జరుగుతున్న వ్యవసాయ అధికారులు రెవిన్యూ అధికారులు ఈ విషయాలపై వారి దృష్టి లేదని వారు లైసెన్స్ ఉన్న షాప్ లకి వారు పరీసీలన చేసి దళారుల వ్యవస్థను అరికట్టే విషయంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనేక సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎన్నికలలో అనేక వాగ్దానాలు చేసిన వాటిని ఆచరణలో అమలు చేసుకోవడంలో విఫలం చెందుతున్నారనివారు అన్నారు. గత ప్రభుత్వం రైతుల రుణాలు మూడు నాలుగు దాపాలుగా మాఫీ చేశారు కానీ అసలు రుణాలు బ్యాంకర్ల వద రైతుల అప్పులు ఉన్నాయని అప్పులు తీర్చలేని పరిస్థితిలో కొత్త అప్పులు ఇవ్వలేని పరిస్థితిలో రైతులు వ్యవసాయం చేయలేని పరిస్థితిలో ఈరోజు కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉందని వారు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం తక్షణమే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇచ్చి వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని వారు గుర్తు చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి కార్పొరేటు వ్యవసాయ రంగంలో రైతులను కూలీలుగా పనిచేసే విధంగా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి రైతుల నడ్డిని విరుస్తున్నారని రైతులు ఆత్మహత్యలు తప్ప మరో మార్గం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పెడచెవన పెట్టుకోనీచట్టాలను అమలు చేసే విషయంలో దొడ్డిదారున అనేక ఆలోచనలు చేస్తున్న పరిస్థితి ఈరోజు ఉందని రైతాంగం దీనిని ఆలోచన చేయాలని వారు సూచించారు రైతుల పంటలను ఫసల్ బీమా పథకం కింద రైతులకు భీమా వర్తింప చేయాలని ఆ పథకాన్ని ప్రతి రైతుకి అమలు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ రంగాన్ని రైతులకు అనేక పరికరాలు ఉన్న వాటిని గత ప్రభుత్వం అమలు చేయలేదని ప్రస్తుతం ఈ ప్రభుత్వమైనా రైతులకి వ్యవసాయ పనిముట్లు మినీ ట్రాక్టర్లు 50 శాతం సబ్సిడీపై ఇచ్చి రైతులని ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీలవ్యవసాయ కార్మిక సంఘం కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి గుగులోతు రామచంద్రు రైతు సంఘం జిల్లా మండల డివిజన్ నాయకులు లింగాల వీరభద్రం తోటకూరి నరేష్ ఇరప రాములు పైదా వెంకటేశ్వర్లు డిసిసిబి డైరెక్టర్ లకావత్తు హేమ్ల సోమ్లా రాంజీ రమేష్ చంటి నరసింహారావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీకూలీ డబ్బుల్ని కార్మికులకు ఇప్పిస్తాం

**- ఎంపీడీవో కనపర్తి ఈదయ్య**

*చర్ల, మే 28, ప్రజాజ్యోతి:*



చర్ల మండలం పరిధిలో గొంపల్లి గ్రామ ప్రజలకు మూడు నెలలు చేసిన పని దినాల, ఉపాధి హామీ కూలీ డబ్బులు రాలేదు. పనికి సంబంధం లేని వ్యక్తుల ఖాతాలో ఆ సొమ్ము జమ చేయడం జరిగినదని మా సొమ్ము మాకు ఇప్పించవలసిందిగా చర్ల సిపిఐ ఎంఎల్ ప్రజా పందా మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికులు చర్ల ఎంపీడీవో కనపర్తి ఈదయ్యకు వినతి పత్రం అందించారు. మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ ఉపాధి హామీ పని వేతనం చెల్లింపులో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై తక్షణమే చర్య తీసుకుని సంబంధిత ఉపాధి హామీ కూలీలకు వేతనాలు వచ్చేలాగా చొరవ తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమ చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రాన్ని స్పందించిన ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికుల వేతనం పక్కదోవ పట్టించిన వారిపై విచారణ చేపట్టి చర్య తీసుకుంటామకొని ఉపాధిహామీ కార్మికుల వేతనాలు త్వరగా చెల్లిసాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు , సిపిఐప్రజాపందా మాస్ లైన్ పార్టీ నాయకులు మోహన్ రావు పాల్గొన్నారు .

## అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు రాకుండ చర్యలు తీసుకోవాలి



*మణుగూరు, మే 28, ప్రజాజ్యోతి*

కొండాపురం భూగర్భ గని, కొత్తగా ఏర్పాటైన ఓ సి 2 సైట్ నుంచి ఉత్పత్తి ఐనా బొగ్గు మొత్తాన్ని లారీలతో రోడ్డు మార్గం ద్వారా తరలించడం జరుగుతుందని దానివల్ల రోడ్డు వెంబడి విపరీతమైనటువంటి దుమ్ము ధూళి కణాలు చేరుతున్నాయని వాటి నివారణకు యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని మణుగూరు ఏరియా టిబిజికెయస్ ఇన్ చార్జి నాగెల్లి, యూనియన్ నాయకులు ఓసి 2 ప్రాజెక్ట్ ఆఫీసర్ లక్ష్మీపతి గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. చిన్న వర్షానికే రైల్వే అండర్ బ్రిడ్జి దగ్గర విపరీతమైన వరద నీరు చేరి విధులకు రావటానికి కొండాపురం గని కార్మికులతో పాటు కొత్తగా ఏర్పాటైన ఓసి 2 కార్మికులు కూడా అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు ఏర్పాట్లు చేసి వరద నివారణకు తవు చర్యలు తీసుకోవాలని కోరారు. బొగ్గు రవాణా సమయంలో రోడ్డు పై బొగ్గు రేణుల చేరి చిన్నపాటి గాలికి ముక్కు రంధ్రాల ద్వారా ఊపిరితిత్తులకు చేరడంతో పాటు కళ్ళల్లో కూడా పడుతున్నాయని దానివల్ల కార్మిక జీవన ప్రమాణాలు తగ్గే ప్రమాదం ఉందని కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం దుమ్ము, ధూళి లెగకుండా రెండు షిఫ్ట్ లలో ట్యాంకుల వాటర్ స్ప్రే చెపించాలని వారు కోరారు. టిబిజికెయస్ చేసిన ప్రతిపాదన పై సానుకూలంగా స్పందించిన అయన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగెల్లి, రామచారి, బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణే మన లక్ష్యం కావాలి



*అశ్వారావుపేట, మే 28, ప్రజాజ్యోతి:*

దోమలను నివారించడం ద్వారానే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని అందువలన దోమలను వెంటనే లక్ష్యంగా వైద్య సిబ్బందికి ప్రతి ఒక్కరు సహకరించాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలలో మంగళవారం డ్రై డే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ఆయన నిర్వహించారు. డా. రాందాస్ మాట్లాడుతూ ఇం టి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తద్వారా దోమల పెరుగుదలను నియంత్రించవచ్చన్నారు. ప్రతి శుక్ర మంగళవారాల్లో ఫ్రైడే కార్యక్రమం ఉంటుందని వైద్య సిబ్బందికి ప్రజలు కూడా సహకరించాల న్నారు. ఈ కార్యక్రమంలో డా. కృష్ణ దీపక్ రెడ్డి సబ్ యూనిట్ అధికారి , అజ్మీర వెంకటేశ్వరరావు, హెచ్ఈవో రాజు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సును ఢీ కొట్టిన వ్యక్తి దుర్మరణం

*చర్ల, మే 28, ప్రజా జ్యోతి*



భద్రాచలం డిపో నుండి చర్ల వైపుకు వస్తున్న AP29, 2378 నెంబర్ గల బస్సును చర్ల వైపు నుండి బైక్ పై వస్తున్న వ్యక్తి తేగడ సమీపంలో దండుపేట క్రాస్ వద్ద ఢీకొట్టి దుర్మరణం పొందాడు. ఆ వ్యక్తి చర్ల మండలం శివలింగా పురం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసు వారు విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వలస ఆదివాసి భూములలో ప్లాంటేషన్ పనులు మానుకోవాలి

**ములకలపల్లి, మే 28, ప్రజాజ్యోతి:**



సాగు భూముల్లో ప్లాంటేషన్ పనులు చేపట్టొద్దని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పోతుగంటి లక్ష్మణ్ కోరారు. మంగళవారం తోగూడెం గ్రామంలో జరిగిన వలస ఆదివాసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. చత్తీస్గడ్ నుండి ఆదివాసీలు ఈ ప్రాంతానికి వలస వచ్చి 30 సంవత్సరాలు దాటుతుందన్నారు. పోడు భూములు సాగు చేసుకుంటూ ఇక్కడే జీవనం సాగిస్తున్నందున వారికి అటవీ హక్కుల హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అటవీ అధికారులు వారి భూములలో ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఆదివాసీలు సాగు చేసే భూములు ప్లాంటేషన్ పనులు చేపట్టవద్దని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వాల అసమర్థత మూలంగా నేటికీ వలస ఆదివాసి జీవితాల్లో చీకటి అలుముకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తోగూడెం గ్రామంలో నివాసం ఉంటున్న వలస ఆదివాసీల భూముల్లో అటవీ అధికారులు ప్లాంటేషన్ పనులు చేపట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి ప్రజా వ్యతిరేక పనులను మానుకోవాలని అటవీ శాఖను కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జీవన విధానం నాయకులు క్రాంతి, సోయం బాపూరావు, తాటి రవి, ఎర్రగోళ్ల రామారావు, బషీర్ పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యల పరిష్కరించాలి

**ఇల్లందు, మే 28, ప్రజాజ్యోతి:**



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని ఎఐటి యుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ లు కోరారు. మంగళవారం స్థానిక జియం జాన్ ఆనంద్ ను ఎఐటియుసి బృందం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జేకేఓసి, కెఓసి, సిహెచ్పి, హస్పిటల్, వర్క షాప్ లలో పలు సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. స్పందించిన జియం త్వరగతిన సమస్యలను పరిష్కరిస్తామని చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, క్లర్క్ స్టాఫ్ ఇంచార్జి షేక్ ముస్తఫా, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు మాషం భూషనమ్, షేక్ చాంద్ పాష, జయరాజ్, ఆజ్మీరా కీషోర్, రంజిత్ కుమార్, ఓరెం శ్రీనివాస్, రామారావు, వివి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యార్థిని అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ ఐ

**భద్రాచలం, మే 28, ప్రజాజ్యోతి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భద్రాచలం మారుతి నర్సింగ్ కళాశాలలో పగిడిపల్లి కారుణ్య(18)మృతికి గల కారణాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) డిమాండ్ చేస్తుంది. కళాశాల యాజమాన్యం స్టాఫ్ నర్సింగ్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్, టీఎస్ పారామెడికల్ బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు లను తప్పుదోవ పట్టించి ఏజెన్సీ ప్రాంతంలో అనుమతులు పొందింది, కాళోజీ హెల్త్ యూనివర్సిటీ అనుబంధంగా మారుతి ఎడ్యుకేషనల్ సొసైటీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, మారుతి పారామెడికల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ పేర్లతో రెండు నర్సింగ్ కళాశాలలు నిర్వహిస్తున్నారు. ఒక కళాశాలలో బిఎస్సీ నర్సింగ్, మరో కళాశాలలో బిఎస్సీ నర్సింగ్ తో పాటు,ఎంఎస్సీ నర్సింగ్, పోస్ట్ బేసిక్ నర్సింగ్ కోర్సులు నిర్వహిస్తున్నారు.రెండు కళాశాలల బిఎస్సీ నర్సింగ్ విద్యార్థులకు ఒకే చోట తరుగుతులు నిర్వహిస్తున్నారు. ఇందిరా మార్కెట్ లోని ఇంటి నెం 8-1-86 ఒకే భవనంలో మూడు కళాశాలలు నిర్వహిస్తున్నారు. మూడు కళాశాలలు ఒకటి కాళోజీ యూనివర్సిటీ అనుబంధంగా, ఒకటి పారామెడికల్ బోర్డు అనుబంధంగా, మరొకటి ఇంటర్మీడియట్ బోర్డు అనుబంధ కళాశాలలు. ఇది అత్యంత నేరపూరిత చర్య, ఒకే బిల్డింగ్ అడ్రస్ తో 3 కళాశాలలకు అనుమతులు పొందారు. ఒక నర్సింగ్ కళాశాలకు అనుబంధంగా 100 పడకల పేరెంట్ హాస్పిటల్ ఉండాల్సి ఉండగా ఏజెన్సీ ప్రాంతలో కళాశాలలకు 100 పడకల ఆసుపత్రి మినహాయింపు ఉంది, ఏజెన్సీలో సేవ పేరుతో ఏర్పాటు చేసిన కళాశాల అసలు ఆంతర్యం 100 పడకల పేరెంట్ ఆసుపత్రి నుండి మినహాయింపు పొందడం కొరకే, ఈ మేరకే రెండు నర్సింగ్ కళాశాలలు 100 పడకల ఆసుపత్రి నుండి మినహాయింపు పొందాయి, ఇక కళాశాలల్లో ల్యాబొరేటరీ, ఐఎన్ సీ నిబంధనలు తగ్గట్టుగా తరగతి గదులు, టీచింగ్ ఫ్యాకల్టీ ఏమీ లేవు. ఎక్కడ ఎవరికి తరుగుతులు నిర్వహిస్తారో తెలియని పరిస్థితి. ఇది ముమ్మాటికీ లాభాల వేటలో నిబంధనలు తుంగలో తొక్కి పేద విద్యార్థులకు నాసిరకం విద్యను అందించడమే, ఒక్కో నర్సింగ్ విద్యార్థికి కోర్సు పూర్తయ్యే నాటికి 4 సంవత్సరాలకు కలిపి లక్ష ముప్పై వేల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం చెల్లిస్తోంది, పారామెడికల్,ఇంటర్ వొకేషనల్ కోర్సుల ఫీజు రీయింబర్స్మెంట్ కూడా 15 వేల పై చిలుకే, పైగా అదనపు ఫీజుల పేరుతో విద్యార్థులను తీవ్రంగా వేదిస్తున్నారు. ఐఎన్ సి , పారామెడికల్ బోర్డు, ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనలకు అనుగుణంగా మారుతి విద్యాసంస్థలు నిర్వహిస్తున్నారో లేదో పై విషయాలన్నింటిపై తగు విచారణ జరిపించాలని కోరుతున్నాము. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మారుతి కళాశాల విద్యార్థిని మృతికి గల కారణాలపై దర్యాప్తు త్వరితగతిన చేపట్టాలని కోరుతున్నాము, పేద విద్యార్థులను ఇటువంటి మోసపూరిత కళాశాలల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేసారు.

# జీలుగు విత్తనాలు రైతులందరూ వినియోగించుకోవాలి



**చర్ల, మే 28, ప్రజా జ్యోతి:**

చర్ల మండల కేంద్రంలో చర్ల 27.90 క్వింటాలు, సత్యనారాయణపురం 30.90 క్వింటాలు పి.ఎ.ఎసి.ఎస్ లో సబ్సిడీతో జీలుగు విత్తనాలు (పచ్చిరొట్ట ఎరువు) అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరైతు ఉపయోగించుకోవాలని, రైతు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, జిరాక్సులతో ఏఈఓ ద్వారా పర్మిట్ పొందాలని, పర్మిట్ పొందిన రైతులకు మాత్రమే పి.ఎ.ఎసి.ఎస్ లో సబ్సిడీతో కూడిన జిలుగు విత్తనాలు ఇస్తారని, 30 కేజీల బ్యాగు ధర 2790/- రూపాయలు, రైతుకు మాత్రం సబ్సిడీ 1674/- రూపాయలు మినహాయించి, రైతు వాటాగాను, 1116/-రూపాయలు చెల్లించాలని , ఈ అవకాశాన్ని మండలంలో ఉన్నరైతులందరూ వినియోగించుకోవాలని,మండల వ్యవసాయ అభివృద్ధి శాఖ అధికారి తెలియజేశారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ములకలపల్లి, మే28, ప్రజాజ్యోతి**

మండలంలో టీటీడీ వ్యవస్థాపకులు, స్వర్గీయ మాజీముఖ్యమంత్రి ఎన్టీఆర్ 101వ జయంతిని మంగళవారం టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఉమ్మడి రాష్ట్రంలో ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కరుటూరి కృష్ణ. పువ్వాళ్ల మంగపతి, మిరియాల శంకర్రావు, బుగ్గారపు సత్యనారాయణ, బండారు పోచాలు, వనమా విశ్వేశ్వరరావు, గరిక రాంబాబు, దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన ఎన్టీఆర్



**అశ్వారావుపేట, మే 28, ప్రజాజ్యోతి:**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశదిశలా చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి మండల అధ్యక్షుడు నార్లపాటి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రుల ఆరాధ్య నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు, ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వివేకానందకూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఫోటోకు పూలమాలలు వేసే నివాళులర్పించిన అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుదిశలా వ్యాపింపజేసిన మహౌన్నత నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన ప్రవేశపెట్టిన పథకాలవల్లే ఇప్పటి సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయన్నారు. తెలుగు వారికి తెలుగు భాషకు గుర్తింపు తెచ్చిన వ్యక్తులలో ఎన్టీఆర్ మొదటవరసలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**జూలూరుపాడు, మే 28, ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలో, మహానటుడు, మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు, జయంతిని టిడిపి, బీఆర్ఎస్, సిపి ఐ పార్టీ నాయకుల ఆధ్వర్యం లో చంద్రు గొండ సెంటర్లో ని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. వారు మాట్లాడుతూ, తెలుగువారి కీర్తిని దశదిశల చాటిన నందమూరి తారక రామారావు, చిరకాలం ప్రజల గుండెల్లో ఉంటారని అన్నారు. సినీ రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన చరిత్రలు వర్ణించలేని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్ బాబు, పోల్దాస్ కృష్ణమూర్తి, గుండె పిన్ని వెంకటేశ్వర్లు, చావా వెంకటేశ్వర్లు, చలమల గోవింద్, రోగటి నరసింహారావు, కొండెం వెంకన్న, కోటంరాజు, నాగేశ్వరరావు, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో యూనిఫాంలు అందించాలి

## - అడిషనల్ కలెక్టర్ విద్యా చందన



**ములకలపల్లి, మే 28, ప్రజాజ్యోతి:**

విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఏకరుప దుస్తులను సకాలంలో అందించాని అడిషనల్ కలెక్టర్ విద్యా చందన సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ, సుబ్బనపల్లి లో డ్వాక్రా మహిళల ద్వారా నిర్వహించే యూనిఫాంల కుట్టుమిషన్ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ 12 నుంచి పాఠశాలలు పునం ప్రారంభం కానున్నాయని, ఈ లోపులో ఏక రూప దుస్తువుల కొట్టుడు పని పూర్తి చేసి అందించాని అదేవిధంగా దుస్తువులు, వెంటనే చినిగిపోకుండా నాణ్యంగా ఇచ్చిన కొలతల ప్రకారం కుట్టి అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ భారతి, ఏపీఎం ప్రసాద్ రెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.